ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 03 జూన్, 2024 | పేజీలు : 04

## ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు



2 లో

### తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా

# కాంగ్రెస్ పనిచేయాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి**



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారని, పోరాడి సాధించుకున్న తెలంగాణ ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెఉడ్డి భవన్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని మర్రి వెంకటస్వామి ఎగురవేశారు. బాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ఆనాడు విశాలాంధ్రలో ప్రజారాజ్యం కోసం , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటులో సిపిఐ కీలక పాత్ర పోషించినప్పటికీ ఆంధ్రప్రదేశ్‌లో పాలకులు తెలంగాణ ప్రాంతం పట్ల నిర్లక్ష్యంగా వ్యవరించడం అభివృద్ధి ఉద్యోగాలు, ఉపాది అవకాశాలు కల్పించడంలో వివక్షత చూపించిందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారానే తెలంగాణ ప్రాంతానికి న్యాయం జరుగుతుందని సిపిఐ జాతీయ సమితి నిర్ణయం చేసి అటు ఆంధ్రప్రదేశ్‌లో ఇటు తెలంగాణలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. గత పాలకులు సాగునీటి ప్రాజెక్టుల్లో అవినీతి చేశారని, మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారన్నారు. నిధులన్నీ కాళేశ్వరం కు మళ్లించారని, ఎన్నో ఆశలతో జీవిస్తున్న నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాటమాడారన్నారు. ఉద్యోగ నియామకాల్లో అనేక అవకతవకలు జరిగాయన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు కల్పించడంలో వైఫల్యం చెందారన్నారు.

రాష్ట్రంలో నియంతలా వ్యవహరించిన కెసిఆర్ ప్రభుత్వాన్ని కూల్చడం కోసం 2023లో జరిగిన శానససభ ఎన్నికల్లో చరమగీతం పాడారని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత ఇచ్చిన హామీలను అమలు పరచాల్సిన బాద్యత ఉందన్నారు. ఏ లక్ష్యం కోసం ప్రజలు మార్పు కోరుకున్నారో ఆ దిశగా కాంగ్రెస్ పరిపాలన లేని పక్షంలో ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడానికి సిపిఐ ముందుంటుందని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కిన్నెర మల్లవ్వ, పైడిపల్లి రాజు, బీర్ల పద్మ, బ్రాహ్మణపల్లి యుగేందర్, బూడిద శివ, సిపిఐ నాయకులు న్యాలపట్ల రాజు, కొట్టె అంజలి, సాయవేని రాయమల్లు, రామ్మూర్తి, చిన్న సదాశివ, సాయవేని శ్రీనివాస్, కుమార్, గడవేని రాజయ్య, సంపత్ తదితరులున్నారు.

# కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యం

**ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సేవలు**

**ప్రభుత్వ పాఠశాలలకు ప్రత్యేక కొత్తరూపు**

**పదిలో మౌలిక వసతుల అత్యుత్వమ ఫలితాలు**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్దే లక్ష్యంగా అందరి సహకారంతో ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగపరచడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ సంక్షేమ పథకాలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ కలెక్టర్‌లో కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రసంగించారు. తెలంగాణ సాధించిన ఘనతను నలదిక్కులా చాటేలా ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులకు నివాళులర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఎందరో మహానుభావుల ప్రాణత్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని తెలిపారు. ప్రైవేటుకు ధీగా ప్రభుత్వ పాఠశాలలను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నామని వెల్లగించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తాగు నీటి, విద్యుత్ సరఫరా, టాయిలెట్లు నిర్మాణం, తదితర పనులు చేపట్టామని పేర్కొన్నారు. పాఠశాల పునఃప్రారంభం లోపే పనులన్నింటినీ పూర్తి చేసి సర్వంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. జూన్3 నుంచి ప్రారంభం కానున్న బడిబాట కార్యక్రమం ద్వారా బడీడు పిల్లందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. నూటికి నూరు శాతం హాజురు పెంచడానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. కరీంనగర్ జిల్లా రాష్ట్రంలోనే ఏడవ స్థానంలో నిలిచిందని, 96.65 శాతం ఉత్తీర్ణత శాతం ఫలితాలు సాధించామని తెలిపారు. గత యేడాదిలో పోలిస్తే జిల్లాలో 1.65శాతం ఉత్తీర్ణత పెరిగిందని వివరించారు. ఆరోగ్య శ్రీ కింద వైద్య సదుపాయాన్ని రూ.10 లక్షల వరకు ప్రభుత్వం పెంచిందని చెప్పారు. మే 31 నాటికి జిల్లాలో 5909 మంది చికిత్స పొందగా 9258 వ్యాదిగస్తులకు ప్రభుత్వ ఖర్చులతో నెట్‌వర్క్ ఆస్పత్రులతో చికిత్స చేయించామని వివరించారు. ప్రభుత్వాసుపత్రుల్లో 8910 ప్రసవాలు జరిగాయని తెలిపారు. జిల్లాలో శిశు మాతృ మరణాల నిష్పత్తి గణనీయంగా తగ్గిందని తెలిపారు. జిల్లాలో అంగన్‌వాడీలను మరిత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళల కోలాట నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కళాకారుల పాటలు ఆకట్టుకున్నాయి. సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్. వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, కలెక్టరేట్ ఉద్యోగులున్నారు.

# పక్కాగా కౌంటింగ్ ఏర్పాట్లు చేపట్టాలి

**కౌంటింగ్ అబ్జర్వర్ నజ్మా**

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈనెల 4న జరగనున్న నేపధ్యంలో పక్కాగా చేపట్టాలని కౌంటింగ్ అబ్జర్వర్ నజ్మా అధికారులను ఆదేశించారు. ఆదివారం కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాలలో స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాలను పర్యవేక్షించారు. ఈ సంధర్భంగా చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా సాగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముందే ప్లాన్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు.

కౌంటింగ్ సంధర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముందే ప్లాన్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకోవాలని సూచించారు. కౌంటింగ్ సంధర్భంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఫలితాల ప్రకటనలో ఎలాంటి జాప్యం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఆర్డీడోలు మహేశ్వర్, రమేష్ బాబు, రామ్మూర్తి, రమేష్ తదితరులున్నారు.



# సోనియాగాంధీ పేరుతో కాంగ్రెస్ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** ఇల్లందకుంట మండ ల కేంద్రంలో హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జి వొడి తెల ప్రణవ్ ఆదేశాల మేరకు సీనియర్ నాయకుడు కనుమల్ల సంపత్ ఆద్వర్యంలో తెలంగాణ పదేళ్ల పండుగ ఘనంగా నిర్వహించారు. నవశతానికి నాంది పలుకుతూ ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ఆద్వర్యంలో సోనియాగాంధీ పేరుతో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అర్చన చేసి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పెద్ది కుమా ర్, కనుమల్ల రామకృష్ణ, గుండారపు సాయికుమార్, గంగారం మహేష్, మోత్కూరు శ్రీనివాస్, గూడెపు ఓదెలు, మావసాని రవి, రేణిగుంట రవీందర్ రావుల ఎల్లయ్య, బొమ్మ శ్రీనివాస్, రావుల రాజ బాబు, మేష రాజయ్య, తిరుమల రవి కుమార్, రాజయ్య, శ్రీనివాస్, బోగం సాయి, మూడేళ్ల రమేష్, సప్పి రవి, ఎన్ఎస్‌యుఐ నాయకులు పెద్ది శివ, శాత హరీష్, శాతాల మధు, శనగల కుమార్, గురుకుంట్ల స్వాతి పాల్గొన్నారు.

# తెలంగాణకోసం పెద్దన్న పాత్ర పోషించింది బిజెపియే..

**ఇల్లందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి**



**ప్రజాపక్షం/ఇల్లందకుంటః** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆద్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది అమరులయిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఆనాడు టిఆర్ఎస్ పార్టీతో పాటు బిజెపి ఇతర పార్టీలు సబ్బండ వర్గాల ప్రజలు తెలంగాణ సాధన కోసం తీవ్రంగా పోరాడారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటులో సుష్మాస్వరాజ్ పాత్ర ఎనలేనిదని, వారు భౌతికంగా లేనప్పటికీ తెలంగాణ ఏర్పాటుకు చేసిన కృషి తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటుందన్నారు. బిజెపి నాయకులు ఉప్పుర రమేష్, అంతం ఎల్లారెడ్డి, కంకనాల సురేందర్ రెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, ఎండి షఫీ ఖాన్, కందాల రాజేందర్, మట్ట పవన్ రెడ్డి, గుత్తి కొండ రాంబాబు, తదితరులున్నారు.

# కోరుట్ల గ్రంథాలయంలో అవతరణ దినోత్సవం

**ప్రజాపక్షం / కోరుట్ల :** శ్రీ ప్రభాకర్ గ్రంథాలయం ఆధ్వర్యంలో రాష్ట్ర హైదరాబాద్ దినోత్సవం ఘనంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని, నీళ్ళు నిధులు నియామకాలు కోసం ఏర్పా టు చేసుకున్న తెలంగాణ అన్యాయానికి దోపిడీదారులకు అవినీతికి నిలయంగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు కోరుకుంటున్నది ఉచిత పథకాలు కాదని ఉద్యోగ అవకాశాలని తెలిపారు.

# కమిషనరేట్‌లో అవతరణ వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలోని క్వార్టర్స్ గార్డ్స్ వద్ద పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి , కరీంనగర్ పరిపాలన కార్యాలయం (సిపిఓ) వద్ద అడిషనల్ డిసిపి (పరిపాలన శాంతిభద్రతలు) ఎ.లక్ష్మి నారాయణలు జాతీయ పతాకాలను ఎగురవేశారు. అనంతరం గౌరవ వందనాలు స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి స్వీట్ల పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో కమిషనరేట్‌లోని పోలీసు ఉన్నతాధికారులతో పాటు మినిస్ట్రీరియల్ విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులను మోసం చేస్తే సహించేది లేదు

**వ్యవసాయ అధికారి బండ రాజు**

**ప్రజాపక్షం/గంగాధరః** నకిలీ విత్తనాలతో వ్యాపారులు రైతులను మోసం చేస్తే సహించేది లేదని , అలాంటి డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి బండ రాజు హెచ్చరించారు. ఆదివారం ఎస్ఐ కిరణ్ రెడ్డితో కలిసి ఆయన గంగాధరలోని పలు విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన దుకాణదారులతో మాట్లాడుతూ మండలంలో ఎవరైనా బిజి 3 లేదా లూజ్ విత్త విత్తనాలు , నకిలీ విత్తనాలు, గడువు తేదీ ముగిసిన , డ్యామేజ్ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. కొనుగోలు చేసిన రైతులు రసీదులు తప్పనిసరిగా తీసుకోవాలని, ఎంఆర్‌పి ధర కన్న ఎక్కువ ధరలకు అమ్మితే దుకాణదారులపై శాఖాపరమైన చర్యలతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. విత్తన ప్యాకెట్లను పంట పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలన్నారు.



# కోరుట్లలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**ప్రజాపక్షం / కోరుట్ల :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలో ఆదివారం కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు జువ్వాడి కృష్ణ రావు ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ జెండాను ఆవిష్కరించి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ తో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం, ప్రధాన కార్యదర్శి నజ్జు, కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీరాముల అమరేందర్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత, మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు వసీం, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్, కౌన్సిలర్ లు ఎంబేరి నాగ భూషణం, ఎం డి అన్వార్, గుండోజి శ్రీనివాస్, లోకిని వెంకీ, పిఏసిఎస్ ఛైర్మెన్ ఎలిశెట్టి భూమారెడ్డి, నాయకులు శీలం వేణుగోపాల్, పుప్పాల ప్రభాకర్, ఆడెపు మధు, బలిజ రాజారెడ్డి, సంగ లింగం, పన్నాల అంజిరెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్లు వోలపు రాజేష్, గడేల విజయ్, ముబీన్ పాషా, మహిళ నాయకురాలు సోగ్రాభి, జక్కుల ప్రసాద్, అక్బర్, పేట భాస్కర్, సదుల వెంకట స్వామి, పసుల కృష్ణప్రసాద్, తుపాకుల బాజన్న, రియాజ్, కడకుంట్ల గంగాధర్, మొగిలి, రషీద్ భాయ్, సేనాపతి రాజ్, సుదవేని రవి, గడేల అశోక్, చిట్యాల లక్ష్మ ణ్, చిట్యాల లక్ష్మీ నారాయణ, అప్సర్ భాయ్, ధనని లక్ష్మ ణ్, హన్మంత్, షాహిద్, మొహ్మద్ షేక్, గొల్ల పల్లి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సోనియాతోనే తెలంగాణ రాష్ట్రం

గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**ప్రజాపక్షం / గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వడం వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు. నేటితో తెలంగాణ పది ఏళ్లు అనగా ఒక దశాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల ప్రజలకు తెలంగాణ పదేళ్ల పండుగ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే మన తెలంగాణ రాష్ట్రమని, రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘనమైన నివాళి అర్పిస్తూ వారిని స్మరించుకుందామని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమ సంతోష్, మాజీ సర్పంచ్ లు చిర్ర గంగాధర్, సరసాని తిరుపతిరెడ్డి, పురం శెట్టి వెంకటేష్, ఎంపీటీసీ లంబ లక్ష్మ ణ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాసా గంగాధర్, నేరెళ్ల మహేష్, ఓరుగంటి తిరుపతి, ఓర్సు విజయ్, కొలగాని తిరుపతి, ప్రవీణ్ యాదవ్, రామ్మోహన్ రెడ్డి, ఊటూరి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ జెండాను ఎగురవేసిన

# కరీంనగర్ జడ్జి బి.ప్రతిమ



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి న్యాయమూర్తులకు, న్యాయవాదులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మొదట జిల్లా జడ్జికి పోలీసులు వందన స్వీకారం చేశారు. కరీంనగర్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పివి రాజ్ కుమార్, బేతి మహేందర్ రెడ్డిలు ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సంధర్భంగా జిల్లా జడ్జి ప్రతిమ చేత కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు సబ్ జడ్సి , మున్సిఫ్ మెజిస్ట్రేట్‌లు, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ , జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది. న్యాయవాదులు గుమస్తాలు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు

**ప్రజాపక్షం/గంగాధరః** గంగాధర మండలంలోని చెర్లపల్లి (ఆర్) లో ముదిరాజ్ కుల సంఘం ఆద్వర్యంలో ఆదివారం పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ కులస్తుల ఆరాధ్యదైవం పెద్దమ్మ తల్లికి మహిళలు ఉపవాసంతో ఇంటికో బోనం నెత్తిన పెట్టుకుని బైండ్ల పూజారుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సంధర్భంగా కుల సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతి ఏటా పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం ఆనవాయితీ అని, ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని వేడుకున్నట్లు తెలిపారు.

# ఊరూరా ఎగిరిన జాతీయ జెండా

**ప్రజాపక్షం/కొత్తపల్లిః** ఊరూరా జాతీయ జెండా ఎగిరింది. పల్లెల నుంచి పట్టణాల వరకు వీధి వీధిన వాడవాడలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలం, కొత్తపల్లి మున్సిపాలిటీలలో ఎంపిపిలు తిప్పర్తి లక్ష్మ య్య, పిల్లి శ్రీలత మహేష్, కొత్తపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్ రుద్ర రాజులు కార్యాలయాల్లో జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఎంపిడివో ప్రభు, సూపరిండెంట్ సంపత్ కుమార్, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, సిబ్బంది. నాయకులున్నారు.

# ఎన్ ఎస్ యు ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు

**ప్రజాపక్షం / హుజురాబాద్ :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ఆదివారం హుజూరాబాద్ చౌరస్తాలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసిందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆత్మబలి దానాలను చూసి చెల్లించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సహకారం చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తెలంగాణ ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు.



## బోథ్ ఎంపిపి కార్యాలయంలో త్రివర్ణ పతాకం ఆవిష్కరణ



**ప్రజాపక్షం/బోథ్ :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని బోథ్ మండలంలో ఘనంగా నిర్వహించారు. బోథ్ ఎంపిపి కార్యాలయంలో బోథ్ ఎంపిపి తుల శ్రీనివాస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జడ్పీటీసి సంధ్యారాణి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించగా బోథ్ పోలీస్ స్టేషన్ లో సిఐ రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంపిపి తుల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం అయిన రోజు సమైఖ్య రాష్ట్రంలో దశాబ్దాల పాటు వివక్షతకు గురైన ప్రాంతమని అన్నారు. ఉధ్యమ నాయకులు కేసిఆర్ నాయకత్వంలో అమర వీరుల త్యాగంతో స్వరాష్ట్రాన్ని సాధించుకొని అన్నీ రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమేష్, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

**బోథ్ మార్కెట్ కమిటిలో..** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటిలో చైర్మన్ బొడ్డు గంగారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రంలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర వైభవాన్ని సూచించే విధంగా వేడుకలు జరుపుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆమోదించుకున్నామని అలాగే తెలంగాణ అమర వీరుల ఆశయాలు గుర్తుండే విధంగా వారిని గౌరవించే విధంగా తెలంగాణలో కవులకు కళాకారులకుఉధ్యమకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆడె వసంత్, మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**కౌఠ(బి) లో పూజలు :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోథ్ మండలం కౌఠ(బి) గ్రామంలో ముదిరాజ్ కులస్థులు గ్రామ దేవతలను పూజించారు.

## ఇచ్చోడలో అవిర్భావ వేడుకలు

**ప్రజా పక్షం/ ఇచ్చోడ :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఇచ్చోడ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఇచ్చోడలోని ప్రభుత్వ కార్యాల యలు, గ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీలతో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా జాతీయ జెండాను ఉపాధ్యాయులు ఎగురవేశారు. వివిధ పార్టీల కార్యాలయంలో ఆయా పార్టీల నాయకులు జెండాను ఎగుర వేసి, వేడుకలను సంబురంగా జరుపుకున్నారు. జయ జయహే తెలంగాణ... జననీ జయకేతం గేయాన్ని ఆలపించారు.



# హైదరాబాద్ తరలివెళ్లిన ఉద్యమకారులు

### సంబరంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సౌకర్యాలు కల్పించిన జగిత్యాల కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**ప్రజాపక్షం/ జగిత్యాల జిల్లా ప్రతినిధి :** రాష్ట్ర రాజధాని హైదారాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు జగిత్యాల జిల్లా నుండి ఉద్యమ కారులు, అమరవీరుల కుటుంబీకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సమయ స్ఫూర్తితో స్పందించి జిల్లా లోని ఉద్యమకారులను, అమర వీరుల కుటుంబీకులను గుర్తించి హైదారాబాద్ లో జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. వారికి తగిన ఏర్పాట్లు, వసతులు కల్పించారు. జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజక వర్గాలకు వేర్వేరుగా బస్సులను, కార్లను, ఏర్పాటు చేసి ప్రభుత్వ ఖర్చులతోనే రవాణా సౌకర్యం కల్పించారు. అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకర, పరిపాలనాధికారి పుప్పాల హన్మంత రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజులు ఎప్పటి కప్పుడు ఏర్పాట్లను, రవాణా విషయాలను సందాన కర్తల ద్వారా తెలుసుంకుంటూ ఎలాంటి లోటు పాట్లు జరుగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టారు. ప్రతి బస్సులో సందాన కర్తలను, సహాయకులను, ఆరోగ్య శాఖ సిబ్బందిని నియమించి సేవలు అందించారు. ఉద్యమ కారులకు, అమరవీరుల కుటుంబాలకు అల్పాహారం, భోజన సౌకర్యాలు, త్రాగు నీటి సౌకర్యాలు ఏర్పాటు చేశారు. జగిత్యాల జిల్లాలోని ప్రముఖ ఉద్యమ కారులు సి.హెచ్.వి.ప్రభాకర్ రావు, చుక్క గంగారెడ్డి, సిరిసిల్ల రాజేందర్ శర్మ, కంతి మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాలతో పాటు పట్టణాల, గ్రామాల నుండి సుమారు రెండు వందల మందికి పైగా ఉద్యమకారులను, అమర వీరుల కుటుంబీకులను రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలించారు. కొందరు ఉద్యమకారులు వారంతట వారే ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకొని హైదారాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తరలి వెళ్లారు. ధర్మపురి లోని తహశీల్దార్ కార్యాలయం నుండి, జగిత్యాల లోని ఆర్డీవో కార్యాలయం నుండి, మెట్ పల్లి ఆర్డీవో కార్యాలయాల నుండి ఆదివారం ఉదయత్ పూర్వం 300 గంటలకు వాహనాల్లో ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబీకులు హైదారాబాద్ తరలి వెళ్లారు.

**ఆనందం వ్యక్తం చేసిన ఉద్యమ నేతలు**

ఆరు దశాబ్దాల పాటు జరిగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం అనంతరం ఏర్పడ్డ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల పాలన తర్వాత నూతన ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఆహ్వానం రావడం ఆనందంగా ఉందని ఉద్యమ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమ కారులను గుర్తించి వేడుకలకు ఆహ్వానం పలికిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి వర్గానికి, ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషాకు, అదనపు కలెక్టర్ టి.ఎస్.దివాకరకు, ఇతర అధికారులకు, సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మందమర్రిలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు





**ప్రజాపక్షం/మందమర్రిః** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ చైర్పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి, మాజీ ప్రభుత్వ విప్పు నల్లాల ఓదెలు. జాతీయ జెండాను ఆవిష్కరించి అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలా భిషేకం చేసి కార్యకర్తలకు, ప్రజలకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మందమరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఐన్టియుసి నాయకులు, మహిళా నాయకురాళ్ళు, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

**ఎఐటియుసి కార్యాలయంలో...**

మందమర్రి ఎఐటియుసి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బ్రాంచి కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ అమరవీరుల త్యాగాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమనాధుని సుదర్శన్, సహాయ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, కంది్రశీనివాస్, పెద్దపల్లి బానయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో ఒకేషనల్ కోర్సుల ప్రారంభం

**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ మండలం చింతగూడ బలగాల లో మైనార్టీ గురుకులం బాలుర 2. కేంద్రంలో ప్రస్తుత విద్యా సంవత్సరం నుండి రెండు ఒకేషనల్ కోర్సులు (ఎంఎల్టి., సిజిఎ) ప్రారంభిస్తున్నట్లు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిని రమాదేవి, ఆర్ఎల్సీ గుల్బం శ్రీధర్ లు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులో మైనారిటీలకు 23 సీట్లు, ఇతరులకు ఏడు సీట్లు కేటాయించనున్నట్లు, కంప్యూటర్ గ్రాఫిక్స్ యానిమేషన్ కోర్సులో 30 సీట్లు మైనారిటీలకు, ఇతరులకు 10 సీట్లు కేటాయించనున్నట్లు పేర్కొన్నారు. కోర్సులలో చేరే వారికి ఉచిత వసతి సౌకర్యం కల్పించనున్నట్లు, ఆసక్తిగల పదవ తరగతి పాసైన విద్యార్థులు కళాశాలలో ప్రిన్సిపల్ జబ్బార్ నెంబర్ 9441048858 ను సంప్రదించాలని తెలిపారు. డిమాండ్ ఎక్కువగా ఉన్న కోర్సులు కావడం తో పాటు, కోర్సులు పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

## విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/కాసిపేట :** కాసీపేట మండలంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండలంలోని ముత్యంపల్లి, కొండాపూర్ గ్రామాల్లోని విత్తన దుకాణాల్లో విత్తన స్టాక్, రిజిస్టర్లు, విత్తన ప్యాకెట్లు గడువు తేదీ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి ఉన్న విత్తనాలను మాత్రమే విక్రయించాలన్నారు. దుకాణదారులు విత్తన స్టాక్ వివరాల బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## ఉద్యోగాలు పొందిన యువకులకు సన్మానం

**ప్రజాపక్షం/ కెరిమేరి :**మండలానికి చెందిన యువకులు ఏకలవ్య మోడల్ స్కూల్ టిజిటి తెలుగు పండిత్, నేషనల్ హైవే అథారిటి అఫ్ ఇండియాలో డాక్టర్ ఉద్యోగాలు సాధించడంతో వారిని సావర్ ఖేడ పాఠశాల సూపర్ 100 విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో మండల కేంద్రానికి చెందిన యువకులు మోహర్లే భీంరావు ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

# బాసరకు పోటెత్తిన భక్తులు..

### సరస్వతి నమస్తుభ్యం నామస్మరణ తో మార్మోగిన ఆలయం

**ప్రజాపక్షం/బాసరః** నిర్మల్ జిల్లాలోని సుప్రసిద్ధ పుణ్య క్షేత్రం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ నిండుగా కనిపించింది..భక్తుల సర్వదర్శన క్యూలైన్లు,అక్షరాభ్యాస మండపం,కుంకుమార్చన క్యూలైన్ లు నిండుగా దర్శనమిచ్చాయి. తెలుగు రాష్ట్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మ వారి దర్శనానికి బారులు దీరారు..ఆదివారం అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటల సమయం పట్టింది..భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయాధికారులు ఏర్పాట్లు చేశారు.క్యూలైన్ లలో నిలబడిన భక్తులకు ఆలయం తరుపున మజ్జిగ మంచినీటి వసతి ని కల్పించారు.సరస్వతి నమస్తుభ్యం నామస్మరణంతో బాసర ఆలయం మార్మోగింది.



## ఊరూరా ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటుగా అన్ని గ్రామాలలో తెలంగాణ దశాబ్ది ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ కార్యాలయం ముందు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్‌గౌస్,చెన్నిబాబు అధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరిపారు.ఆదివారం కాంగ్రెస్ కార్యాలయం వద్ద జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి చేతుల మీదుగా కెక్‌ను కట్ చేశారు. తహసీల్,మండలకార్యాలయం,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.జూనియర్,డిగ్రీ కళాశాల,స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ శ్రీనివాస్‌గౌడ్,ఎస్సై రమాకాంత్,ఎక్సైజ్,పలు ప్రభుత్వ కార్యాలయాల ముందు తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.వారి ఆత్మబలిదానాల వలనే తెలంగాణ వచ్చిందని తల్లి తెలంగాణకు వందనం చేశారు.అంతేకాకుండా ఏఐసీసీ చీఫ్ సోనియా గాంధీ చలువతోనే తెలంగాణకు బీజం పడిందని గిరిధర్‌రెడ్డి అన్నారు.కార్యక్రమంలో బండారిబాల్‌రెడ్డి,రఫిక్,గంటవెంకటేష్,కాంగ్రెస్‌నాయకులు నేవూరి వెంకట్‌రెడ్డి, పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అదనపు ఎస్ పి చంద్రయ్య

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** సిరిసిల్ల పట్టణం కొత్త చెరువు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని మరణించి రోడ్ పై ఉన్న శునకాన్ని విధినిర్వహణలో అటు వైపు నుండి వస్తున్న రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్ పి చంద్రయ్య వాహనం అపి రోడ్ పై మరణించి ఉన్న శునకాన్ని తీసి రోడ్ పక్కన వేసి మానవత్వం చాటుకున్నారు. రోడ్ ప్రమాదాల్లో మరణించిన కానీ కొన ప్రాణంతో ఉన్న శునకలను తీసి పక్కకు పెట్టాలని లేని యెడల మరణించిన శుకన్నీ తప్పించే సందర్భాల్లో రోడ్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని జంతువుల పట్ల ప్రతి ఒక్కరు మానవతాదృక్పథంతో వ్యవహరించాలని కోరారు.

## ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి శనివారం పురోహితులు సంతోష్ శర్మ, గౌడ సంఘం నాయకులు తో పాటు వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ గౌడ కులస్తులకు ఎంతో ఆరోగ్య దైవమైన ఎల్లమ్మ తల్లి ఆలయనిర్మాణం చేపట్టడం అభినందనీయమని, గుడి నిర్మాణానికి పార్టీల కచ్చితంగా సహకరించాలని అన్నారు. అలాగే ఎల్లమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణం మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నిర్మాణం చేపడతామన్నారు. గౌడ కులస్తులకు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా నూతన ఆలయాల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒడ్నాల రాజు, గౌడ సంఘం నాయకులు బోడ రత్నాకర్ గౌడ్, ఎల్లయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కుమార్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, సమ్మయ్య గౌడ్, తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు సంపత్, తో పాటు తదితరులు ఉన్నారు.

## చందోలిలో పోచమ్మ బోనాలు

**ప్రజాపక్షం / గొల్లపల్లి :** గొల్లపల్లి మండలం చందోలి గ్రామంలో పెరుక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ బోనాలు నిర్వహించడం జరిగింది, డప్పు చప్పుల్లు, పోతారాజుల విన్యాసాలతో మహిళలంతా బోనాలను ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి పోచమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకొని పోచమ్మతల్లిని వేడుకోవడం జరిగింది.

# రాష్ట్ర అవతరణ వేడుకలకు పెద్దపల్లి నుంచి 94 మంది హాజరు

**- జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్**



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు హాజరయ్యేందుకు జిల్లా నుంచి 19 మంది అమరవీరుల కుటుంబ సభ్యులు, 75 మంది తెలంగాణ ఉద్యమకారులు హాజరయ్యారని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రవీందర్ తెలిపారు.ఆదివారం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమకారులు పెద్దపల్లి నుంచి హైదరాబాద్ కు ఆదివారం ఉదయం బయలుదేరి వెళ్లారు.*జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమానికి 5 కార్లలో 19 మంది అమర వీరుల కుటుంబ సభ్యులు , ఒక బస్ లో 51 మంది ఉద్యమకారులు, నాలుగు ఇతర వాహనాల్లో మరో 24 మంది ఉద్యమ కారులు హైదరాబాద్ సభకు బయలుదేరి వెళ్ళడం జరిగిందని తెలిపారు. తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంతో పాటు, హైదరాబాద్ లోని సభకు హాజరై తిరిగి మళ్లీ పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చేరుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాప్రక్షం/ రామగిరి : భారతీయ** జనతా పార్టీ ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలుఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం ప్రపంచం లోనే చరిత్రత్మక ఉద్యమమని ఎంతోమంది అమరవీరులు కూడా తెలంగాణ కోసం పోరాటం చేసి వారి ప్రాణాలను ప్రాణంగా పెట్టారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ఉద్యమకారులని గతంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చకపోయారని కేవలం అధికారం కోసమే తెలంగాణ ఉద్యమాన్ని వాడుకొని వారి స్వలాభాల కోసం మాయ మాటలు చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటనరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, శంకర్, క్రాంతి, వెంకటేష్ ,నారాయణ పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో జర్నలిస్టులది కీలక పాత్ర

**అధ్యక్ష కార్యదర్శులు కొండూరి రవీందర్,వెంకగారి భూమయ్య**

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:** తెలంగాణ రాష్ట్రం సాధించుకొని దశాబ్ది కాలం పూర్తి అయిన సందర్భంగా టీయూడీబ్ల్యూజేఐజేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ అమర వీరులను స్మరించుకుని,పూలమాలలు వేసి స్థూపం వద్ద నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా టీయూడీబ్ల్యూజే యునియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్,వెంకగారి భూమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని,అయినప్పటికీ ఈ పదేళ్లలో జర్నలిస్టుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదేళ్లు పూర్తి అయినప్పటికీ ఇంకా రాష్ట్రంలో ఎక్కడి పరిస్థితులు అక్కడే ఉన్నాయని అన్నారు.మన నీళ్లు,నియామకాలు,నిధులు అనే నినాదంతో ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ అప్పుల పాలు అయిందనే విషయాన్ని గమనించాలని అన్నారు.నిజంగా తెలంగాణ అమర వీరుల త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణలో నీళ్లు,నియామకాలు,నిధుల అమలు,పంపిణీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.అలాగే తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్రంలోని జర్నలస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రతిక రంగంలో ఉద్యోగాలు పోతాయని తెలిసిన పత్రిక యాజమాన్యాలను కాదని ఉద్యమించిన జర్నలిస్టులు రోడ్డున పడ్డ సంగతి గుర్తు చేశారు.అలాంటి జర్నలిస్టులను గుర్తించి తగిన ప్రాధాన్యతని ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫ్రెంట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత షుగర్ పరీక్షా శిబరంకు స్పందన

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఉదయం డిస్టిక్ 107 ఏ రీజియన్ 2 వాసవి వనిత క్వీన్స్ క్లబ్ సుల్తానాబాద్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ ఐల రమేష ,డాక్టర్ రామిడి శ్రీనివాస మరియు ల్యాబ్ వెంకటేశ్వర్లు సమక్షంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరం కు మంచి స్పందన లభించింది.

సుల్తానాబాద్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంద శ్రీనివాస్ గౌడ్ , సభ్యులు, క్లబ్బు సభ్యులు, ఆర్య వైశ్యులు పాల్గొని షుగర్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమానికి రీజియన్ చైర్ పర్సన్ అల్లంకి లింగమూర్తి, వాసవి వనిత క్వీన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జేశెట్టి సుమ , సెక్రటరీ కొమురవెల్లి అరుణ , సుల్తానాబాద్ ఆర్యవైశ్య సంఘం పట్టణ ప్రెసిడెంట్ కొమురవెల్లి భాస్కర్, సంఘం నాయకులు

కొమురవెల్లి శ్రీనివాస్, సిరిపురం రమేష్, కొమురవెల్లి అంజన్న, జే శెట్టిరాంప్రసాద్, నాగమల్ల ప్రశాంత్, సురేష్ , సందీపు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/రామగిరి :** కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామం పంచాయతీ పరిధిలోని ఆదర్శనగర్ చెందిన బుద్ధుల ఐలయ్య కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే ట్రినిటీ విద్యా సంస్థల అధినేత దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇటీవల ఐలయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుమారులు బుద్ధుల పర్శరాములు బుద్ధుల తిరుపతి, బుద్ధుల రవీందర్ లను పరామర్శించారు. అలాగే ఐలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐలయ్య మృతి పట్ల ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన బిజెపి పట్టణ శాఖ

**ప్రజాపక్షం / మెట్ పల్లి :** పట్టణంలో బిజెపి మాజీ ఎమ్మెల్యే దాము నివాసం వద్ద ఆదివారం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను బిజెపి పట్టణ అధ్యక్షుడు బోడ్ల రమేష్, ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది యువకులు బలిదానం అన్ని వర్గాల పోరాటం వలన వచ్చిన మన తెలంగాణ సాధ్యమైందని, అప్పటి మన ప్రతిపక్ష నేత పార్లమెంట్ లో తెలంగాణ బిల్లుకు సుష్మాస్వరాజ్, మద్దతుగా నిలిచారు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోరు ట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుకేందర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి బాబు, జిల్లా యువమోర్చ ఉప అధ్యక్షుడు సుంకేట విజయ్, ఐటి సెల్ కో కన్వీనర్ మిట్టపల్లి సాయి, కోల్లేపు శ్రీనివాస్ , మద్దెల లావణ్య, పుల్ల సౌజన్య, రజిని, కోయ్యల లక్షణ్, అరిగేలా రాకేష్ పాల్గొన్నారు.

## చెల్మెడ ఆనంద్ రావు ఆసుపత్రి శుభవార్త

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** గర్భము దాల్చిన స్త్రీ లకు చెల్మెడ ఆనంద్ రావు ఆసుపత్రి వారు శుభవార్త ప్రకటించారు. స్త్రీ లు గర్భము దాల్చినప్పటి నుండి ప్రసవం అయేంత వరకు అన్ని ల్యాబ్,స్కానింగ్,డాక్టర్ల పర్యవేక్షణతో పాటు బెడ్, మందులు అన్నీ పూర్తిగా ఉచితమని ఆసుపత్రి నిర్వాహకులు ప్రకటించారు. ముఖ్యంగా సాధారణ ప్రసవం అయిన, లేక పెద్ద ఆపరేషన్ అయినాకూడా పూర్తిగా ఉచితం అని వెల్లడించారు. గర్భం దాల్చినప్పటి నుండి తల్లిబిడ్డ క్షేమంగా ఇంటికి చేరేవరకు ఒక్క పైసకూడా ఖర్చుకుకుండా పంపించే భాధ్యత చెల్మెడ ఆనంద్ రావు ఆసుపత్రి వారు తీసుకున్నట్లు వీటికి సంబంధించి కొన్ని ప్యాకేజీ లు ఉన్నట్లు ఖరపత్రాల ద్వారా ప్రకటించామని పేర్కొన్నారు. కొన్ని అనగా గర్భము దాల్చిన స్త్రీ లకు షుగర్,బీపీ,గుండెకు సంబంధించిన, శాశ్వత వ్యాధిగ్రస్తులకు జరిపించే కొన్ని ప్రత్యేక వైద్యానికి మాత్రం డబ్బులు చెల్లించాల్సి వుంటుందని, అంతేకాకుండా ప్రసవం అయిన తరువాత పుట్టబోయే బిడ్డకు అసాధారణ ఇబ్బందులు ఉంటే కూడా ఖర్చులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. తల్లిబిడ్డ సాధారణంగా ఉంటే మాత్రం అన్ని ఉచితమని గ్రహించాలని వివరించారు. ఇట్టి పథకం గురించి ఏవైనా అనుమానాలు,అపోహలు వున్నట్లయితే ఫోన్ నెంబర్ లు : 08782285565,2285297,9491398688 లలో సంప్రదించాలని నిర్వాహకులు కోరుకున్నారు.

## అమర వీరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం

**ప్రజాపక్షం /సుల్తానాబాద్ :** ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం అని స్థానిక సెయింట్ మేరీస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు కమలాకర్ పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన జాతీయ జెండావిష్కరణ చెసినానంతరం పాఠశాల సిబ్బంది తో కలిసి జాతీయగీతాలాపనతో పాటు తెలంగాణ గీతం ఆలపించి జెండవందనం చేశారు. అనంతరం స్వీట్లు పంచారు.

